

## మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన
# కృపాల్ సింగ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో..

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత తొలిసారి నిజామాబాద్ నగరానికి విచ్చేసినటువంటి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని పీ ఆర్ టి యు తెలంగాణ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ 317 జీవో వలన ఉపాధ్యాయులు కోల్పోయినటువంటి స్థానికతను వివరాలు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం 7 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## దేశానికి మూలపురుషులు..
# ఆది హిందువులు, దళితులే



- అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శం
- ఢిల్లీలో ఆ మహనీయుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందరం గర్వించదగ్గ విషయం
- ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు రాంనాథ్ కోవిద్ కి, ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

వివరాలు 2లో..

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :

దళితులు అంటే ఆది హిందువులని, ఈ దేశానికి మూలపురుషులుగా హిందూ ధర్మ రక్షకులుగా వ్యవహారిస్తూ రామాయణాన్ని వాల్మీకి, భగవద్గీతకు సమానమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శమని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్సి మోర్చా అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతి థిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందన్నారు. అలాంటి మహనీయుని చరిత్ర మాసిపోకూడదని అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా పంచాతిర్థల పేరుతో అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా ప్రయ త్నం చేసిన పార్టీ బిజెపి నరేంద్రమోదీ అని అన్నారు. ఢిల్లీలో ఆ మహనీ యుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి

## మంజీర లో ఇసుక డోజర్ ను పట్టుకున్న తహశీల్దార్

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 06 : –

సాలూర మండల సరిహద్దులో గల మంజీరాలో రాత్రి వేళల్లో అక్రమంగా త్రవ్వుతున్న ఇసుక డోజర్ ను తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో తహశీల్దార్ శశి భూషణ్, గిర్దావర్ ఆనంద్ సహకారంతో పట్టుకొని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో..
# బతుకమ్మ సంబరాలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో

అంబేద్కర్ కాలనీలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

2లో..



## మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన
# కృపాల్ సింగ్



తిరిగి వారికి కల్పించాలని, పెండింగ్లో ఉన్నటువంటి కనీసం మూడు డిఏలను దసరా కానుకగా ఉద్యోగ ఉపాధ్యాయులకు విడుదల చేయాలని మరియు ఉద్యోగ ఉపాధ్యాయులతో సహా పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు నగదురహిత కార్పోరేట్ వైద్యం అందించడానికి వీలుగా ముఖ్యమంత్రితో మాట్లాడి అమలు అయ్యేటట్లుగా చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు . ఈ విషయమై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని సమస్యలన్నింటినీ త్వరలో తీర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులుగా
# ఫయాజుద్దీన్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఫయాజుద్దీన్ నియమితులయ్యారు. పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నియామక పత్రాన్ని అందజేయనున్నారు. ఆదివారం రాత్రి ఖిల్లా రోడ్డులో జరిగిన పార్టీ జిల్లా సమావేశంలో ఫయాజ్ నియామకాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన ఫయాజ్ గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున వక్ఫబోర్డ్ చైర్మన్ గా పనిచేశారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ లో చేరారు. గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మజ్లిస్ పార్టీలో చేరారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు యువకుడైన ఫయాజ్ కు నగర పార్టీ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.

## దేశానికి మూలపురుషులు..
# ఆదిహిందువులు దళితులే

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**
దళితులు అంటే ఆది హిందువులని, ఈ దేశానికి మూలపురుషులుగా హిందూ ధర్మ రక్షకులుగా వ్యవహారిస్తూ రామాయణాన్ని వాల్మీకి, భగవద్గీతకు సమానమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శమఅని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్సి మోర్చా అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందన్నారు. అలాంటి మహనీయుని చరిత్ర మాసిపోకూడదని అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా పంచాతిర్ధల పేరుతో అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి నరేంద్రమోదీ అని అన్నారు. ఢిల్లీలో ఆ మహనీయుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు రాంనాథ్ కోవిద్ కి, ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు. కానీ నేటి సమాజంలో దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూస్తూ, ఆట వస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్న రాజకీయ పార్టీలను మనం చూస్తున్నామన్నారు. ఈ దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనకు ప్రసాదిస్తే ఆ రాజ్యాంగం గౌరవం లేకుండా పార్లమెంట్ పైన దాడి చేసినోనికి వత్తాసు పలుకుతూ రాజ్యాంగాన్ని అవహేళన చేసే విదంగా, అంబేద్కర్ ని అపహాస్యం చేసే విదంగా కొన్ని విద్రోహ శక్తులు మనలో ఒకరిగా ఉంటు, ఈ దేశం తిండి తింటూ మన తల్లి భారతదేశన్ని విచ్చిన్నం చేయాలనే కుట్రలు చాలానే జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ అని 10 ఏళ్ళు దళితులను అన్యాయం చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు అంటే ముందు నుండి చిన్న చూపే అన్నారు ఆనాడు అంబేద్కర్ ని ఓడగొట్టిందే కాంగ్రెస్ అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 6 గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో తెలంగాణాలో అధికారంలోకి రావడం జరిగిందని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరు మీద దళితులను పచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరు మీద దళితులకు 12 లక్షలు ఏమైనాయని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాగా ఉంటే 6 లక్షల ఊసే లేదన్నారు ఇండ్లు లేని దళితన్నలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ తో పాటు మరో మూడు కార్పొరేషన్ ఏర్పాటు అని సంవత్సరానికి 700 కోట్లు అని యావత్ దళిత సమాజాన్ని మోసం చేసిందన్నారు. మేధావులు అందరు దేశఐక్యతలో, అభివృద్ధిలో, మన హిందూ ధర్మ రక్షకులుగా నిలపడాలని జాతిని చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఎడ్ల బాలకృష్ణ, సాయినాథ్, కిరణ్, సాయినాథ్, బట్టు రాఘవేంద్ర, మేధావులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో
# బతుకమ్మ సంబరాలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :**

ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో అంబేద్కర్ కాలనీలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ చిన్నపిల్లలు మహిళలను ముసలి వాళ్లనీ ఇలా వయసుతో సంబంధం లేకుండా హత్యలు, హత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న మృగాలకు కఠినమైన శిక్షలు వేసి మళ్లీ ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న కాలంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వాలు బాధ్యత నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వనజ, అర్చన, కళావతి, బస్తీ వాసులు పాల్గొన్నారు.



### కుల బహిష్కరణకు ప్రోత్సహిస్తున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
మోస్రా గ్రామానికి చెందిన పలువురు గౌడ కులస్తులు కుల బహిష్కరణ కు ప్రోత్సహిస్తున్నారని, పంజాల మల్లికార్జున గౌడ్, బొజ్జ శేఖర్ గౌడ్, బొజ్జ బాలరాజు గౌడ్, ఏ రాజేశ్వర్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, పంజాల మహేష్ గౌడ్ అన్నారు. గౌడ కులస్తుల సంబంధించిన కల్లు దుకాణాలలో తాము ఉండవద్దంటున్నారని అదివారం బోధన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు మోస్రా గౌడ కులస్తులు వ్యక్తిగతంగా కక్ష గట్టారని గత 50, 60 సంవత్సరాలుగా మా తాతలు, తండ్రులు, మేము పుట్టి పెరిగినటువంటి మోస్రా గ్రామానికి చెందిన గౌడ కుల సంఘ సభ్యులలో మొత్తం 76 కుటుంబాలలో నుండే ట్యాపర్, నాన్ ట్యాపర్ గా విభజించి ప్రతి యేటా కల్లు మామూల నడుపుచున్నామని, గత 2 సంవత్సరాలుగా కుల సంఘంలో కొత్తగా ఏర్పడినటువంటి కుల పెద్దలు కొందరు మును పెన్నడు లేని విధంగా వారికి వారే నచ్చిన నియమనిబంధనలు పెట్టుకుంటు, మిగితా గౌడ కుటుంబాలలో, గౌడ సంఘంలో వారు తీసుకునే నిర్ణయాల వలన, అందరిని ఇబ్బందులకు గురి చేస్తు, భౌతిక పరమై దాడులకు దిగుతు, మిగిత సభ్యులందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరా కాలంగా వారు తీసుకునే నిర్ణయాలపట్ల తప్పుని వారించినందుకు 12 కుటుంబ సభ్యుల పైన వ్యక్తిగతంగా కక్ష గట్టారు అని, బ్రతుకు దెరువు కోసం నిజామాబాద్, పరిసర గ్రామమల్లో పనిచేసుకుంటున్నామన్నారు. గ్రామంలో జరిగే గౌడ కుల సంఘంలో



జరిగేటువంటి ప్రతి మంచి చెడు వెళ్తున్న మాపై వ్యక్తిగతంగా కక్షతో దుర్భాషలాడుతు, బెదిరింపు చర్యలకు పాల్పడుతు, కేసులు చేయిస్తామని, బెదిరిస్తు, భయభ్రాంతులకు గురి చేస్తు బ్రతుకు దెరువు కోసం ఎక్కడికి వెళ్లకుండా గ్రామంలోనే ఉండి హుకుం జారీ చేస్తూ కుల బహిష్కరణ కు ప్రోత్సాహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### సాటాపూర్ లో నూతన గ్రామాభివృద్ధి

# కమిటీ ఎన్నిక



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**
ఆదివారం రోజున సాటాపూర్ గ్రామ ప్రజలు మరియు ఇంతకు ముందు గ్రామ కమిటీ సభ్యుల సమక్షంలో నూతన గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక కావడం జరిగింది. అధ్యక్షుడిగా కంఠం గంగారాం,ఉపాధ్యక్షుడిగా బైండ్ల నగేష్, మరియు కమిటీ సభ్యులుగా గంగా గౌడ్, సంతోష్, సాయిలు, ప్రేమ్ కుమార్,గంగారాం, శంకర్, శివరామ్, అబ్బయ్య, సాయి, నారాయణ, చిన్నులు, గ్రామ సలహాదారులుగా గంగాధర్ గౌడ్, నందకుమార్, లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, నితిన్, భూమేష్,మధు, శ్రీకాంత్ గంగాధర్, రాజు ప్రసాద్, సాయిలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటా బీజేపీ

# సభ్యత్వ నమోదు



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 :** – బోధన్ పట్టణంలోని 72,79 ఎల్బీనగర్,తట్టికోట్ పోలింగ్ కేంద్రాలలో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ ప్రారంభించారు. అన్ని వార్డులలోని నాయకులు,కార్యకర్తలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపి ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్,పసులేటి గోపికిషన్, శేఖర్,మారుతి,బొడ్డు సురేష్,రాకేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### దసరా బతుకమ్మ పండుగలకు..

# డిజె ను అనుమతించాలి

### - సిపి ని కలిసిన మానాల మోహన్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
దసరా, బతుకమ్మ పండుగలకు డిజె ను అనుమతించాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ను కలిసి విన్నవించారు. జిల్లా డీజే అసోసియేషన్ సభ్యులు, హోటల్ యజనులు, వ్యాపారస్తులు కలిసి దసరా, బతుకమ్మ పండుగ రోజున పోలీసులు డీజే కు అనుమతి ఇవ్వడం లేదని,వ్యాపారస్తులకు 10 గంటలకే దుకాణాలు బంద్ చేయడంతో కష్టంగా ఉందని కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని కోరగా మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. వెంటనే మహేష్ కుమార్ గౌడ్ సిపి కి ఫోన్ చేసి వారి సమస్యను విన్నవించారు. ఆదివారం డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సిపి కల్మేశ్వర్ ని కలిసి బతుకమ్మ, దసరా పండుగ రోజున ప్రజల సంతోషం మేరకు, డిజే యాజమానుల జీవన ఆధారం డీజే లు నడపడం కావున వారి అవసరం కొరకు తక్కువ సౌండ్ తో పండుగలకు డీజే కు అనుమతి ఇవ్వాలని కోరారు.



అదేవిధంగా దసరా, బతుకమ్మ పండుగలు అయిపోయే వరకు వ్యాపారస్తులకు సమయం పెంచాలని కోరారు. వీటిపైన సిపి సానుకూలంగా స్పందించారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. సీపి కలిసిన వారిలో మానాల మోహన్ రెడ్డి తో పాటు కార్పొరేటర్ ఖుద్దూస్, నిజామాబాద్ జిల్లా డీజీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఐటిఐ లో

# దరఖాస్తులకు ఆహ్వానం

**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 :** –బోధన్ ప్రభుత్వ మైనారిటీ ఐటిఐ కళాశాలలో విద్యను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శాంతారామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల 6వ విడతలో భాగంగా వాక్ ఇన్ అడ్మిషన్స్ నందు ఆన్లైన్ లో అప్లైచేసుకోవాలని ఆయన సూచించారు. అక్టోబర్ 5నుండి 9వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు 14 సంవత్సరాలు వయసు పైబడి 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని పెద్ద వల్గోట్ గ్రామంలో, గల ప్రభుత్వ పాఠశాలలో 2004 /05 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు, చిన్నప్పుడు నుండి కలిసిమెలిసి చదువుకున్న, పూర్వ విద్యార్థులు , దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, పూర్వ విద్యార్థులు తెలిపారు, ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు, ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి రామారావు, వేణు, రవి ,కల్పన, 2004 ఐదు సంబంధించిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

